1945

JAIDEV PRASAD
SWEET'S SHOP
GARLA-
Kha

# మాయామచ్ఛీంద్ర!



ఫేమస్ సినీ & స్టార్ కంబైన్సు వారి చిత్రం

Famous Cine & Star Combines Jt. Production



## —: తారాగణం —

శ్రీ జంధ్యాల గౌరీనాథశాస్త్రి .... మచ్ఛీంద్రనాథ్
శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి .... అనంతామాత్యుడు
,, యం. కృష్ణమూర్తి .... గోరక్షనాథ్
,, వి. శివరాం .... సుధీర్
,, కె. గౌరీపతిశాస్త్రి .... శృంగి
,, కె. వి. సుబ్బారావు .... సూర్యకేతు
,, సదాశివరావు .... పరమశివుడు
,, వి. విశ్వనాథం .... భృంగి
,, గండికోట .... మొద్దుభర్త
శ్రీమతి పి: కన్నాంబ .... రాణి కిలోత్తల
,, మాలతి .... యువరాణి రూప
,, మంగళం .... నర్తకి కళింగ
,, జోషి .... ప్రభావతి
,, కల్యాణి .... మంత్రి భార్య
,, సుందరమ్మ .... మాల
,, కమల .... పార్వతి
,, రాజేశ్వరి .... పుష్ప
,, అంజనీబాయి .... అంజని
,, బేబీ వసుంధర .... యువరాజు మాని
,, బేబీ శరత్ .... కుమారస్వామి

మొదలగు వారు.



# మాయా మచ్ఛీంద్ర

## పాటలు, పద్యములు

### కైలాసంలో ప్రమథగణాలు

— పాట —

హరహర! ప్రమథగణాధిప! దేవా!
భవహర! శంకర! పరమశివా-!
తాండవకేళీ ధణ ధణ ఘంటా
ముఖరితధారాధర! వ్యోమజటా!
ఝ్యాంకృత శంఖా ఢమరుకఘోషా
ప్రచలిత విశ్వంభర! భూతేశా-! ॥హ॥ 1

### రాణి దర్బారు — జయగీతం

కామరూప దేశార్చితరాణీ!
జయసామ్రాజ్య విశాలక్షోణి!
జయ జయ ఖడ్గ విచాలనపాణి!
జయ శత్రుంజయ సేనాశ్రేణి!
జయ జయ సుందర వరగీర్వాణి!
జయ ప్రతివాద భయంకర వాణీ! జయా - జయా॥
సావధాన నయ పండిత మండల
సావధాన జయ మంత్రి పురోహిత
సావధాన జయ దండ ధరాధిప
సర్వ సభా భవనాగత జన గణ ॥సావధాన్॥

### మంత్రి — పద్యం

మ॥ కలకాలంబుగ రాజ్యభారము భుజస్కంధంబు లం దాల్చి, పే
ర్వెలయంజేసితి మింతదాక - ఇపుడీరీతిన్ మిమున్ వీడగా
వలసెన్ మాకు, అమాత్య ధర్మపదసేవా కార్య దీక్షారతిన్
శలవీయందగు పోయివచ్చెదము, సంస్థాన ప్రజానీకమా—! 3

### తోటలో — రూపా, సుధీర్

— పాట —

రూప : అహో! ప్రకృతి ఆనందమేగా
మిల మిల కులికే ఆసెలయేరు—
కిల కిల నవ్వే చిలుకల తీరు—

సుధీ :  నీ కులికే ఒయ్యారము కంటె,
నీ చిరుహాసపు కిలకిల కంటె,
సోగకనుల నీ చూపుల కంటె,
మెరిసే నీ తనువందము కంటె,
ఏమీ—ప్రకృతి ఎక్కువటే.... ?
రూప :  గుసగుసలాడుచు పూలరా నాకో క
కథ వినిపించెను వింటావా....
సుధీ :  అది యేమి కథో—
రూప :  అదీ,—అ....ప్రేమ కథ
ఆ రాజ్యానికి నేనే రాణీ
సుధీ :  నేనే రాజా
రూప :  అబ్బ....
సుధీ :  రాజా రాణి ఒకటైతే మరి....
రూప :  మరి—మరి యేమున్నది యేమీలేదు.
సుధీ :  అంతా ఆనందమేకాదా—?
రూప :  అంతా ఆనందమె జగమంత
సుధీ :  అంతా గుసగుస మిలమిలలే
అంతా ఆనందమె జగమంతా. 4

## మంత్రి; ప్రజా ప్రబోధం

— పద్యం —

మ॥ కలహంబుల్ విడనాడి, శాత్రవభుజా గర్వంబు బోకార్చి—యుజ్వల తేజంబున, మాతృదేశ పరిరక్షా దక్షులై, ప్రాణముల్
గల యందాక స్వదేశ, సంఘ, మత, సౌఖ్యం బొక్కటే చూడ
గావలయున్,మానవజాతి ధర్మమిదియే పాటించి వర్తింపగా॥

## ఆలయంలో - రూప, సుధీర్ ప్రార్థన.

— పాట —

గిరిజాప్రియ శంభో భవతరణా శ్రితభరణా
నీ అసమాన కృపామతి। జగతీ సర్వము ఐకత్యయే యని తెలిపితివి.
శరణాగత వత్సలా। మము దరిజేర్పగదే, భుజగాభరణా—గిరిజా—
కమలభవాది సురార్చితపాదా। కైలాసాచల సానువినోదా!
కరుణింపగ వలదా-దయరాదా-? కాలగళా !శివ! మహాదేవా!హర! 6
—గిరిజా—





## శయనాగారం - రాణీకిలోత్తల

— పాట —

ఓ మాలతీ। ఆస్వామి శయనమున
పరవశమంది కనుమూసెదవా-?
ఎంతటి భాగ్యమే నీకు
జాజీ। పరిమళరాజీ చిలుకుచు
కూరిమివంతా కొల్లగొనెదవా...?
ప్రభుసేవ....అందరి కమరునటే... ॥ఎంతటి॥ 7

## రాణి, విరహం

— పాట —

నను పరిహాసము సేయగనేలా—ఓ కలువరేడా-!
అతనిపైన అనురాగంబైతే
అలరింపుము నీ వెన్నెల తళుకులు ॥నను॥
శారదరాకా చంద్రిక తీర్చి
జీవితమున కే చీకటి కూర్చి ॥నను॥ 8

## రాణి, మచ్ఛీంద్రుని మేలుకొల్పటం.

— పాట —

మేలుకో—మేలుకో—
మేలుకొను మో ప్రభూ। మేలుకొనుమ.
మేలుకొని నిదుర, మమ్మేలుకొనుమ-
తెల్లవారి పగడాల తెరలు దిగెను.
కొలకొల విహంగాలు, కదిలె గగనముపైన-
॥మేలుకో॥
నులివెచ్చ పన్నీరు, కలశముల నింపితిని,
స్నానవేళయ్యె, ఇక మేలుకో స్వామి।- ॥మేలుకో॥ 9

## శయనాగారం - రాణి.

— పాట —

హాయిగా పాడెదను, హృదయేశా।
ఈ నాతీయని జీవితఆశా ...
కదలి కదలి నీపై నా ప్రేమ,
మధురాలాపనమై మ్రోగునుమా ...
వెన్నెల నగవుల నాపై కురియుమ
తేలెద, ఆనందాబ్ధి ప్రియతమా। ॥హాయిగ॥
ఆహాసములో - నా గానమద—

నా గానములో - నీ హాసకథ
నా గానసుధ నీ హాసకథ
కలిపిన యిరువుర మొకటేకాదా—?
జీవితమంతా పాటేకాదా—? ? ॥హాయిగ॥ 10

## రూప, హృదయావేదన.

— పాట —

ఈ వియోగజ్వాల, హృదయాని కగ్రబాకె
ఎదకాల్చి, నుసిచేసి అది నిదురపోవునో.
ప్రేమదాహమ్ములో ప్రళయాగ్ని రేమో
హృదయ వీణాశ్రుతులు
అడలి, పొగలై లేచె.
ఇనుప పాదాలతో
నడచె నా పై జగము
ఎందు పోదును—ఆశ్ర
యింతు నెవరి నాధ—! ॥ ఈ వియోగజ్వాల॥ 11

## అంతర్నాటకము - నృత్యం

యక్షస్త్రీ : తనువే అమృత కలశముగా
త్రాగుము యవ్వన జీవసుధ ॥తనువే॥
పూ తేనియకయి పోదే తుమ్మెద
కలహంస తుషారమ్ముల గ్రోలదె
చంద్రునిలో మధువానును కలువ
అలరు, జలదబిందువుల మయూరము,
కుబేరుడు : జీవనమే మధు సేవనము
తేనెకలశము ఓ వెలదీ ....
యక్షుడు : ఈవిధి శంకింపగ నీకేలా—
అతడు కుబేరుడై - అలసతయేలా ?
కుబేరుడు : మము పరిహాసము చేసెదవా—
మనుజుడవై పో - శపియించితి.
య-భార్య : అయ్యో ! భూలోకమునకు పోయితివా—
నాధా ! నాధా ! నాకికలేవా ....
యక్షుడు ! శ్యామల కోమల జలధరమూర్తి !
సందేశము వినిపింతువుగాదె—





మేఘుడు ! దేవీ ! నీ పతి పంపెను మమ్ము
య-భార ! నా పతి సుఖుడై యున్నాడా....?
మేఘుడు ! దేవీ ! సందేశము వినుమా—
,,నీలోనే వసియించితి బాలా !
అవలోకిపుము ఆత్మను బేలా !
సఖియా ! శాశ్వతసుఖ మదికాదా—
య-భార్య ! ధన్యత జెందెను, తనువును, ఆత్మయు ! తరియించితి నాధా 12

## నర్తకి కళింగ - పాట

వినవోయీ ! హృదయాలాపన వినవోయీ !
మనసంతా నీ కొరకై మరగీ వలపంతా నీ కొరకై కరగీ
జీవన తంత్రులు - శృతిశేసుకొనె
మోహన ! అవల, మోక్షమొ, స్వర్గమొ.
ముమ్మరమయినది, మోహము ప్రియుడా !
దేహముపొంగీ, తీసేరాగము... ॥వినవోయీ॥ 13

## మాల - శ్రుంగి, పాట

శ్రుంగి ! చక్కనిచుక్కా ! అటుకొన్న ప్రేమ నే నాటాలె నీలోన.
మాల ! నాటిపోయినతలోన దాటిపోతా వాడెనీవు.
శ్రుంగి పోకే—పోనే—పోనే దాటిపోనే—పోనే
దాటిపోనే, నిజముచూడు బొట్టు గడ్డము తోడు...నీ
బొట్టు గడ్డముతోడు....
మాల ! ఒట్టుతేల—మదనా ! నా మట్టుకు ఆ ప్రేమ లేద—
శ్రుంగి ! ఉందీ...
శృంమాల! నాకిదియే యోగసిద్ధి - నీ కిదియే భోగసిద్ధి !
శ్రుంగి ! ఉయ్యాలో జంపాలో....నామాలో....ఊగాలి

## రాణి _పూజా మందిరంలో

— పాట —

ధన్యంబయ్యెను జన్మము దేవా! నీపద సేవను.... దేవా ॥ధన్యం॥
భక్తికి, ముక్తికి నీవే త్రోవ భవబంధములే బాసెను గావా.
తను మన ధన సర్వస్వమునీవే— ॥ ధన్యం ॥
నీ వెలుగులోనే నివసించెద ఇంతటి భాగ్యము ఎవ్వరికోగద
నాలో నీవూ - నీలోనేనూ. ఐక్యమయితి మహా! హృదయేశా ॥ధ॥

—: మంగళ —

JAIDEV PRASAD
SWEET'S SHOP
GARLA-507 210.
Khammam Dist (A.P.)



# MAYA MACHINDRA

— IN TELUGU —

**Star Combines Limited.**

19-A, Woods Road, Mount Road
MADRAS

The Modern Printers, Madras.